# 27. నామినందిఅడిగళ్

చోళరాజ్యంలో ఏమాపెరూరు (ఇప్పుడు తిరుమప్పత్రు లేక నైప్పెరు) గ్రామంలో ఒక బ్రాహ్మణ కుటుంబములో నామినంది ఆడిగళ్ జనన మొందాడు. ఈవూరు నుంచి తిరువారూరునకు 2 గంటల నడకదూరముంది. పరమశివుడే నామినంది రక్షకుడు. ప్రతిదినము తిరువారూరు వెళ్లి శివుని అర్చించి వచ్చేవాడు. మనుష్యునకు పరమశివుని పాదకమలముల పూజయే సార్థకత నిస్తుందని తలచేవాడు. ఒక రోజున తిరువారూరు శివునికి ఏ విధమైన అర్చన చేసిన బాగుండునో నని ఆలోచిస్తే దేవునికి దీపారాధన ఉత్కృష్టమైన దనిపించింది.

సూర్యుడస్తమించబోతున్నాడు. పట్టణంలోనికి వెళ్లి దీపారాధనకు నెయ్యి తీసుకు రావటానికి జాగవుతుందని తోచింది. అందుకని దగ్గరలో నున్న ఇంటికి వెళ్లి శివునికి దీపారాధనకు కొంచెం నేయి ఇమ్మని ప్రార్థించాడు. అతనికి తెలియదు అది శివారాధన కువ్యతిరేకులయిన జైనుల ఇల్లని. వారు ఇతనిని హేళన చేశారు. చేతిలో అగ్నివుంచు కొన్న పరమశివునికి దీపం సూర్యుని ముందు దివిటీ అని వెక్కిరించి, నీవు దీపాలు వెలిగించదలుచుకుంటే నీళ్లతో దీపాలను వెలిగించమని మొరటుగా జవాబిచ్చారు. ఈ మాటలువినగానే నంది అడిగళ్‌కు చిన్నతనమనిపించింది. హృదయావేదన కలి గింది. దుఃఖిస్తూ గుడిలోనికి వెళ్లి దేవుని పాదాలమీద పడ్డాడు. దేవుని హృదయ విదార కంగా ప్రార్థించాడు. ఇంతలో ఒక వాణి వినిపించింది. నీరు తెచ్చి ఆ నీటితో దీపాలు వెలి గించుమన్న మాటలు వినబడ్డాయి. పరమానంద భరితుడై నామినంది అడిగళ్, నీళ్లతో దీపాలన్నీవెలిగించాడు.ఈ అద్భుతాన్ని చూచి వెక్కిరించిన జైనులందరూ ఆశ్చర్య చకితుల య్యారు.నంది అడికళ్ - ఇలా - చాలరోజులు దీపాలను వెలిగించాడు. ఈ అద్భుతాలతో చాలమంది జైనులు శైవులయ్యారు.

చోళరాజు నంది అదిగళ్ గూర్చి చాలగొప్పగా విన్నాడు. విని అతనిని ఆ ఆలయా

నికి అధికారిగా నియమించాడు. రాజు దేవునికి పంగుణి ఉత్తరం పండుగను ఘనంగా జరిపేవాడు. గంగ శిరసున ధరించిన శివుని మాటలుగ ఆపని చేయ నిశ్చయించి తన కలశంలో అంతటా నీరును నింపి దీపారాధన కుందిలో ఆ నీరు పోసి వత్తివేసి వెలిగించాడు. వత్తి దేదీప్యమానంగా వెలిగింది. అవిచూచి ఆ నీరుతో దేవాలయంలోని దీపాల నన్నిటిని వెలిగించాడు. జ్యోతులు ప్రజ్వరిల్లినవి. దేవుని వూరేగిస్తూ తిరుమనాలికి తీసి కొని వెళ్లేవారు. అక్కడ అన్ని కులాలవారు చుట్టూ మూగి ఆయనను అర్చించేవారు. అలాజరిగిన ఒక రోజున నామినంది దేవాలయం పనులన్నీ పూర్తయాక ఇంటికి వచ్చాడు. తిరుమనాలిలో అన్నికూలాల వారినిముట్టుకొని వచ్చానని. అందుచే అపవిత్రుడయిన ట్లుగా భావించి ఇంటిలోనికి వెళ్లి దేవుని అర్చింపకుండ నిద్రకుపక్రమించాడు. తన భార్యను  పిలిచి స్నానానికి నీళ్లు తెప్పించి  స్నానముచేసి ఇంట్లోకి వెళ్దామనుకున్నాడు. కాని చాల అలసిపోవటంతో నిద్ర ముంచుకువచ్చింది. కలలో శివుడు కన్పించి అతనితోఇలా అన్నాడు. 'నందీ! తిరువావూరు లో పుట్టిన వాళ్లంతా నా గణాలే (నా సేవకులే)వాళ్లని నీవు అపవిత్రంగా భావించకూడదు ఇది నువ్వే నీకళ్లతో చూస్తావు అన్నాడు.నంది అడిగళ్ నిద్ర లేచాడు. ఇదంతా భార్యకు చెప్పాడు. తనలోని చెడ్డ తలంపుకు విచారించాడు. వెంటనే ఇంట్లోకి వెళ్లి దేవుని అర్చించాడు. మరునాటి వేకువన తిరువారూరువెళ్లాడు. అక్కడ అతనికి అంతా శివమయంగా కన్పించింది.అక్కడ పుట్టిన వాళ్లంతా శివులుగా కన్పట్టారు. అందరూ శివరూపంలోనే వున్నారు. ఇదంతా పరమేశ్వరుని లీల అని నంది గ్రహించాడు.

నంది అడిగళ్ తిరువావూరును స్థిరనివాసంచేసికొన్నాడు. అచ్చట శివుని, శివభక్తులను నిష్టతో కొలిచేవాడు. అతని భక్తి తత్పరతను చూచి అందరూ అనిపోన్ (మేలిమి బంగారము) అనిపిలిచేవారు. అంత్యమున శివసాయుజ్యమును పొందినాడు.

****